# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-1 తేదిః 15.9.2014.

మణిపూర్‌లో తెలుగు విద్యార్థులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు అక్కడి ప్రభుత్వంతో మాట్లాడారు. మణిపూర్ డిజిపి, హోంశాఖ కార్యదర్శలతో సిఎంఓ అధికారులు మాట్లాడి పరిస్థితిని ఆరా తీశారు. సమస్యను పరిష్కరించాలని, మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. సమస్య పరిష్కారానికి చేయాల్సినంత ప్రయత్నం చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురికావద్దని, విద్యార్థుల భద్రత కోసం అన్ని చర్యలు తీసుకుంటామని సిఎంఓ ప్రకటించింది.

---

సిపిఆర్ఓ టు సిఎం